

## హెూంగార్డ్, ఆఫీసర్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

- జిల్లాలోని హెూంగార్డు ఆఫీసర్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్.

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** విద్య రంగంలో ప్రతిభతో రాణిస్తున్న హెూంగార్డు కుటుంబసభ్యులోని విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ అలాగే అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కోన హెూంగార్డులకు మంజురైన మెడికల్ బిల్లుల మొత్తాన్ని పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా విధి నిర్వహణలో భాగంగా మరణించిన హెూంగార్డు బాధిత కుటుంబాలకు నగదు చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బాధితులు అందజేశారు. 45 మంది హెూంగార్డు ఆఫీసర్స్ కుటుంబాలకు మొత్తం రూ,, 4,57,000 (నాలుగు లక్షల యాబై ఏడు వేలు) అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం , హెూంగార్డు అసోసియేషన్ రఫీ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీతో కలిసి నడిచిన అంజని

**(నేలకొండపల్లి-విజయంన్యూస్):** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుండగా, శనివారం నేలకొండపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి



జెర్రిపోతుల అంజని రాహుల్ గాంధీ పాదయాత్రలో ఆయనతో కలిసి నడిచారు. గత మూడు రోజులుగా ఆయన రాహుల్ గాంధీ పాదయాత్రలో నడుస్తుండగా, రాహుల్ గాంధీతో కలిసి నడిచే అవకాశం శనివారం వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ అంజని బుజాలపై చేతులేసి అప్యాయతగా మందలించారని, ఆయన అనురాగం చూస్తుంటే సంతోషమనిపించిందన్నారు. అభిమాన నాయకుడితో కలిసి నడుస్తుంటే నాకు నేనే శక్తివంతుడైయ్యానని అన్నారు. రాహుల్ గాంధీతో కలిసి నడిచే అవకాశం కల్పించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మధుయాష్కి గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు.

## ఆలయాల్లో ఘనంగా నాగులచవితి వేడుకలు

**(కూసుమంచి-విజయంన్యూస్):** కూసుమంచిలోని కాకతీయుల శివాలయంలో కార్తీక శుద్ధ చతుర్థి రోజు నాగులచవితిని ఘనంగా జరుపుకున్నారు. మహా



శివుడికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పుట్టలలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారి జామునుండే పుట్టలో పాలు పోసెందుకు భక్తులు క్యూ కట్టారు.ఆడ పిల్లలకు చెవులు కుట్టించారు. జీళ్లచెరువులోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నాగుల చవితి వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. జక్కేపల్లిలోని బాలకోటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా నాగులచవితిని జరుపుకుంటున్నారు. భక్తులు పాముల పుట్టలలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

### సీపీఐ మహిళా నాయకురాలు

## రజితకు ఘన నివాళి

**- కన్నీటి వీడ్కోలతో అంత్యక్రియలు**

**(ఖమ్మంరూరల్-విజయంన్యూస్):** కూసుమంచిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వరంగల్ క్రాస్ రోడ్డు కు చెందిన సిపిఐ మహిళా నాయకురాలు కొత్త రజిత రెడ్డి(38)కు పార్టీ శ్రేణులు, ప్రజలు ఘన నివాళులను శనివారం అర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ,సహాయ కార్యదర్శి దండి సురేష్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరినీ ఆప్యాయంగా కలుపుకుపోతూ చురుకుగా పార్టీలో పనిచేసే మహిళ కామ్రేడ్ని కోల్పోవడం పార్టీకి, కుటుంబానికి తీరని లోటుగా పేర్కొన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపులోనైనా సరే ఇతరర్థ మహిళల సమస్యలలోను వారికి అండగా నిలిచే ధైర్యం ఆగిపోవడం బాధాకరమన్నారు. మహిళల అభ్యున్నతి కోసం రజిత కన్న కలలను సహకారం చేసినాడు ఆమెకు మనం కల్పించే నిజమైన నివాళి అన్నారు. మృతురాలికి భర్త , కుమారుడు ఉన్నారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ



జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి ,సిద్ధినేని కర్ణ కుమార్ ఖమ్మం జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, మామిడి శంకర్ రెడ్డి, మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, ఏదులాపురం- వరంగల్ క్రాస్ రోడ్ గ్రామ శాఖ కార్యదర్శులు రామిడి రమేష్,వెంపటి వెంకట్ సురేందర్,వెన్నం భాస్కర్, మేళ్లచెరువు గురవయ్య, యువజన సంఘం (ఏఐవైఎఫ్) నాయకులు వెంపటి రాము, రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

### దుమ్మురేపుతున్న

# కబడ్డీ కూత...!



- హెూరాహెూరీగా సాగుతున్న మ్యాచులు
- కూతతో ఒకరు... తొడగొడుతూ మరొకరు...
- సెమీస్ దశకు చేరుకున్న పోటీలు
- పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అతిథ్యం పై ప్రశంసలు
- కామెంట్రీతో అదరగొడుతున్న బ్రహ్మన్న

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** కబడ్డీ కూత దుమ్మురేపుతుంది... నువ్వా నేనా సై అంటూ క్రీడాజట్లు తమ సత్తా చాటుతున్నాయి. ప్రతీ మ్యాచ్ ప్రారంభం నుంచి ముగిసే వరకు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. కబడ్డీని చూసేందుకు వీక్షకులు ఆసక్తి చూపుతున్నారు. డే అండ్ నైట్ కొనసాగుతున్న పోటీలు పురుషులు, మహిళల విభాగంలో సెమీస్ దశకు చేరుకున్నాయి.

**కూతతో ఒకరు... తొడగొడుతూ మరొకరు...**

పోటీలు ఆద్యంతం రసవత్తరంగా సాగుతున్నాయి. ఆయా జట్లలోని క్రీడాకారులు తమ ఆట తీరుతో వ్యక్తిగత నైపుణ్యాన్ని కనబరుస్తు శెహబాష్ అనిపించుకుంటున్నారు. కూతతో ఒక జట్టు క్రీడాకారుడు సవాల్ విసురుతూంటే... ప్రత్యర్థి జట్టులోని మరొక క్రీడాకారుడు తొడగొడతూ ఆ సవాలకు ప్రతి సవాల్ విసురుతున్నాడు. ఇలా ప్రతీ జట్లలోని క్రీడాకారులు తమ జట్టు గెలుపుకోసం పోరాడుతున్నారు.

**సెమీస్ దశకు పోటీలు...**

పూల్ 'ఏ', పూల్ 'బీ' ల వారీగా పురుషులు, మహిళల విభాగాల్లో సాగుతున్న పోటీలు సెమీస్ దశకు చేరుకున్నాయి. పురుషుల లీగ్ మ్యాచ్ లు 20, మహిళల లీగ్ మ్యాచ్ లు 20ని నిర్వాహకులు రెండోరోజైన శనివారం విజయవంతంగా పూర్తిచేశారు. ఈ టోర్నమెంట్ లో 58మంది జాతీయ, అంతర్జాతీయ అనుభవం కలిగిన రిఫరీలు హాజరై ఎలాంటి విమర్శలకు తావులేకుండా పోటీలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు.

**పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అతిథ్యం పై ప్రశంసలు...**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్స్ ట్రోఫీకి ప్రయోజకులుగా వ్యవహరిస్తున్న పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అతిథ్యంపై ప్రశంసల జల్లు కురుస్తుంది. పోటీలకు హాజరైన పురుషులు, మహిళా క్రీడాకారులకు వేరువేరుగా కల్పించిన వసతి బాగుందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీరితో పాటు రిఫరీలకు కల్పిస్తున్న సౌకర్యాలపై కూడా సంతృప్తి వ్యక్తమవుతుంది.




**పసందైన వంటకాంబు...**

పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు, రిఫరీలకు, అతిథులకు ఏర్పాటు చేసిన వంటకాలు కూడా నోరూరించేలా ఉన్నాయి. ఉదయం వేళ ఇడ్లీ, వడ, దోశ, బొండా లాంటి టిఫిన్లతో పాటు మధ్యాహ్నం, రాత్రి వేళల్లో వెజ్, నాన్ వెజ్ తో పలురకాలైన వెరైటీ వంటకాలను నిర్వాహకులు హాజరైన వారికి రుచి చూపిస్తున్నారు.

**బ్రహ్మన్న కామెంట్రీ అదుర్స్...!**

తుళ్లూరి బ్రహ్మయ్య అలియాస్ బ్రహ్మన్న పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహక బాధ్యుల్లో ఒకరు.... ఒకవైపు పోటీల విజయవంతానికి కృషిచేస్తూనే మరోవైపు తన కామెంట్రీతో పోటీలను రక్తి కట్టిస్తున్నారు. మ్యాచులు జరుగుతున్న సమయంలో తన అద్భుతమైన వాక్ చాతుర్యంతో ఆకట్టుకుంటున్నారు. మ్యాచ్ ఆరంభం నుంచి పూర్తయ్యే వరకు ఎప్పటికప్పుడు తాజా స్కోర్లతో పాటు నవ్వులు పూయించే హాస్యాలను వెదజల్లుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే కబడ్డీ మ్యాచ్ లే కాదు బ్రహ్మన్న కామెంట్రీ కూడా వీక్షకులను కనువిందు చేస్తుంది.



**పోటీల సజావుకు ముఖ్య బాధ్యులు వీరే...**

సజావుగా సాగుతున్న ఈ పోటీల నిర్వహణకు పీఎస్ఆర్ ట్రస్ట్ బాధ్యులతో



పాటు పీఎస్ఆర్ యూత్ బాధ్యులే కీలకం. ప్రధానంగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, ట్రస్ట్ బాధ్యులు మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, మద్దినేని బేబి స్వర్ణకుమారిలతో పాటు ఇంకా అనేక మంది పొంగులేటి అనుచరులు, అభిమానులు పోటీల విజయవంతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. క్రీడాకారులకు, అతిథులకు, వీక్షకులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా కావాల్సిన అన్ని ఏర్పాట్లును చేస్తు పొంగులేటి పై తమకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు.

## ఆర్టీసీని బతికించాలన్నదే సీఎం కేసీఆర్ తపన

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్
- ఎన్నికల కోడ్ వల్లే పీఆర్సీ ఆలస్యం
- ఇప్పటికే ఆర్టీసీ ఉద్యోగులకు 100 కోట్లు మంజూరు
- త్వరలో మూడు డీఏలతో పాటు పాత బకాయిల చెల్లింపు
- సకల జనుల సమ్మె జీతాలకు 25 కోట్లు కేటాయింపు

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 29(విజయంన్యూస్):** టీఎస్ ఆర్టీసీని బతికించాలన్నదే సీఎం కేసీఆర్ తపన అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తేల్చి చెప్పారు. తెలంగాణ మినహా మరే రాష్ట్రంలోనూ స్థానిక ప్రభుత్వాలు ఆర్టీసీలను ఆదుకోవడం లేదని, తెలంగాణలో మాత్రమే ఆర్టీసీకి ప్రభుత్వం అండగా ఉన్నదని మంత్రి తెలిపారు.మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆర్టీసి ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశమయ్యారు. కార్పొరేషన్ల ప్రైవేటుకు విక్రయిస్తే రూ.2 వేల కోట్ల వరకు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పున్నప్పటికీ రాష్ట్రంలోని 49 వేల మంది ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబాల శ్రేయస్సు కోసం తెలంగాణ ప్రభుత్వం తిరస్కరించిందన్నారు. ఆర్టీసీకి అన్నివిధాలా సీఎం కేసిఆర్



అండగా నిలుస్తున్నారన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 5 డీఏల్లో మూడింటిని, పాత డీఏ బకాయిలను ఇవ్వనున్నట్లు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రకటించారు. ఇందుకోసం మొత్తంగా రూ.35 కోట్లు కేటాయించినట్టు వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల ఇతర డిమాండ్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు దీపావళి పండుగ కానుకగా ఇప్పటికే మంజూరు చేసినట్లు మంత్రి వివరించారు.నష్టాల నుంచి టీఎస్ ఆర్టీసీ క్రమంగా కోలుకొంటున్నందున ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై ఇటీవల సీఎం కేసీఆర్తో చర్చించామన్నారు. సీఎం కేసీఆర్ మానవీయకోణంలో ఆలోచించి రాష్ట్ర బడ్జెట్ నుంచి టీఎస్ ఆర్టీసీకి ఏటా రూ.1,500 కోట్లు కేటాయిస్తున్నారని, ఇలా ప్రభుత్వం నుంచి రోజుకు రూ.4 కోట్ల మేర సాయం అందుతున్నదని తెలిపారు. దీనితోపాటు ప్రస్తుతం టీఎస్ ఆర్టీసీకి రోజువారీగా రూ.14-15 కోట్ల ఆదాయం వస్తున్నదని, అయినప్పటికీ సంస్థకు రోజూ రూ.4-5 కోట్ల నష్టం తప్పడంలేదని చెప్పారు. పీఆర్సీని ప్రకటించేందుకు మునుగోడు ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉన్నదని దీనిపై అనుమతి కోరుతూ ఇప్పటికే ఎన్నికల సంఘానికి ఆర్టీసీ అధికారులు లేఖ రాసినట్టు మంత్రి వెల్లడించారు. 2020 నాటికి మెచ్యూర్ అయిన బాండ్లపై కార్మికులకు వడ్డీ చెల్లించే అంశం కూడా పరిశీలనలో ఉన్నదని, సీఎస్, పీఎఫ్ సహా అన్ని బకాయిల చెల్లింపు అంశాన్ని త్వరలో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నవంబర్ చివరి నాటికి 1,150 కొత్త బస్సులను అందుబాటులోకి తేనున్నామని, వీటిలో 360 ఎలక్ట్రిక్ బస్సులు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని డిపోలను మూసివేయనున్నట్టు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## బుల్లిబాబుకు ధైర్యం కలిగించిన పొంగులేటి

**వేంసూరు అక్టోబర్ 29 (విజయం - న్యూస్):** వేంసూరు మండల నాయకులు పొంగులేటి గుండెచప్పుడు,ప్రజానాయకుడు గొర్ల బుల్లిబా బు అనారోగ్య కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు అన్న విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉటా ఉటిన వెళ్లి బుల్లిబాబు ఆరోగ్య పరిస్తితి తెలుసుకొని, నేనున్న అని బరోసా కలిగించారు.అత్యాధు నిక వైద్యాన్ని అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆదేశించడం జరిగింది. పొంగులేటి వెంట డాక్టర్ మట్టా దయానంద్



విజయకుమార్ ఆయన అనుచరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రను జయప్రదం చేయండి

**ఏన్కూరు, అక్టోబర్ 29(విజయం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ కోరారు. శనివారం ఏన్కూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31 హైదరాబాద్ లోని షాద్ నగర్ లో జరిగే జోడో యాత్రలో పాల్గొనటానికి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, మహిళా కాంగ్రెస్ నాయకులు



అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పెర్ల ఆనంద ప్రసాద్, మాలోత్ నరసింహారావు, తాళ్లూరి నరసింహారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ సభలను విజయవంతం చేయండి

**- కామ్రేడ్ మదన్న పిలుపు**

**కారేపల్లి అక్టోబర్29 (విజయం న్యూస్):** సింగరేణి మండలం మాదారం గ్రామంలో శనివారం సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో కామ్రేడ్ మదన్న మాట్లాడుతూ నవంబర్ 7న సాయంత్రం 6 గంటలకు మాదారంలో అమరులైన కామ్రేడ్ బిక్కు మియా కామ్రేడ్ తుమ్మలపల్లి హనుమంతరావు సంతాప బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో భూమి కోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం సమ సమాజ స్థాపని ధ్యేయంగా నాటి నక్సల్ బరి తెలంగాణ సాయుధ పోరాటం శ్రీకాకుళం పోరాటం నుండి నేటికీ కొనసాగుతున్న గోదావరిలోయ ప్రతిఘటన పోరాటం వరకు ఎంతోమంది వీరులు వీరవనితలు ఈ దోపిడి వ్యవస్థను కూల్చి వర్గ రహిత సమ సమాజం కోసం దాదాపు 15 వేల మంది వీరులు తమ అమూల్యమైన నిండు ప్రాణాలను ఎన్కౌంటర్ రూపంలో శత్రువుల దాడులలో భూస్వాముల గుండాల చేతిలో వివిధ రూపాలలో బలిదానాలు చేసి నేటికీ పోరాటం కొనసాగిస్తున్నారని అలాగే ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ప్రధానంగా ఈ ప్రాంతంలో కామ్రేడ్ ఎల్లన్న కామ్రేడ్ బిక్కుమీయా కామ్రేడ్ హనుమంతరావు నాయకత్వంలో వందలాది ఎకరాల పోడు భూములను నరికించి పోలీసుల ఫారెస్ట్ దాడులను కేసులను ఎదుర్కొని ఆదివాసులకు గిరిజనులకు గిరిజన నేతరాలకు భూములను పంచిపెట్టి వాటి హక్కుల సాధనకై నేటికీ ఎన్నో



పోరాటాలు కొనసాగిస్తుందని ఎన్నో త్యాగాలతో సాధించుకున్న వివిధ రకాల చట్టాలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తూ బిజెపి మోడీ ప్రభుత్వం 2022 నూతన అటవీ సంరక్షణ నియమావళి పేరుతో కొత్త చట్టాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టి 40 కోట్ల మంది ప్రజలను నిర్వాసితులను చేసి కార్పొరేటర్ శక్తులకు పెట్టుబడిదారులకు ప్రైవేటు కంపెనీలకు అంబానీ అదాని లకు అడవిని అడవిలో ఉన్న ఖనిజ సంపదను తాకట్టు పెట్టడానికి ప్రయత్నం చేస్తుందని అలాగే రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా హరితహారం పేరుతో గత 50 సంవత్సరాల నుండి సేద్యం చేసుకుంటున్నా భూములను లాక్కొని ఆదివాసులపై మహిళలపై నాయకులపై కేసులు బనాయించి సంవత్సరాల తరబడి నిర్బంధాలను గురిచేసిందని వీటన్నింటిని వ్యతిరేకంగా అమరవీరుల చూపిన బాటలో మన అందరం చైతన్యం అయ్యి వ్యవస్థ మార్పుకై ముందుండి పోరాటం చేసిన్నాడే మనం అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని వారి బాటలో పయనించాలని దాని కోసం గ్రామ గ్రామాన అమరవీరుల సంతాప సభలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్, కోయల శ్రీను, కుర్ర శీను ,బాదావత్ వీరు, గడ్డం వెంకన్న కావేటి నాగేశ్వరరావు, నున్నం నాగయ్య ,పూణ్యం ఎర్రయ్య, తిరుమలగిరి సురేషు, తిరుమలగిరి నరేష్, నరసింహారావు, సతీష్, గోవిందు అంజి, పాపారావు, తౌరియా , శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 31న ఛలో భారత్ జోడో యాత్ర

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్): దేశ సమైక్యతకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు కుల, మత ,ప్రాంత భేదభిప్రాయాలకు అతీతంగా సమస్త జాతిని ఏకం చేసుకుంటూ సాగుతున్న భారత్ జోడో యాత్రకు ఈ నెల 31న భారీగా తరలి రావాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



శనివారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. నాటి మహాత్మా గాంధీ చేపట్టిన దండి సత్యాగ్రహాన్ని తలపించేలా సాగుతున్న ఈ యాత్రకు మన ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ మాజీ పార్లమెంటు సభ్యులు,మాజీ మంత్రి వర్తకులు, ప్రస్తుత/ మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత/మాజీ జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, ప్రస్తుత/మాజీ బ్లాక్/మండల/పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు,కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకూ సాగుతున్న ఈ యాత్ర ప్రస్తుతం తెలంగాణలోకి ప్రవేశించిందని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 31 షాద్ నగర్ పరిధిలో కొత్తూరులో ప్రారంభమయ్యే యాత్రలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజలకు రాహుల్ గాంధీతో కలిసి నడిచే అవకాశం కల్పించారని కాంగ్రెస్ అభిమానులు నాయకులు కార్యకర్తలు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు అందర్నీ సమన్వయ పరుచుకొని వేలాది సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

# జాగృత్ న్యూరో క్యాంపుకు విశేష ఆదరణ

ఖమ్మం అక్టోబర్ 29(విజయంన్యూస్): నగరం నడిబొడ్డున గల జాగృత్ గ్యాస్ట్రో, న్యూరో, యూరో, ఎండోక్రైన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన న్యూరో క్యాంపుకు విశేష ఆదరణ లభించింది. ప్రపంచ పక్షవాత (వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్) దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ క్యాంపులో మెదడుకు సంబంధించిన వివిధ రుగ్మతలపై కేవలం 3000 రూపాయల విలువైన పరీక్షలను కేవలం 600 రూపాయిలకే తలపెట్టారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన ఈ క్యాంపులో సుమారు 250 మందికీ పైగా హాజరయ్యారు.



కాగా స్క్రీనింగ్ టెస్ట్‌లో సుమారు 50 మందికి బ్రెయిన్ స్ట్రోక్ కు ఉన్నట్లు తొలిసారిగా నిర్ధారించడం జరిగింది. అదేవిధంగా 20 మందికి బీపీ, ముప్పై మందికి షుగరు , 20 మందికీ కొలెస్ట్రాల్, 10 మందికీ హార్ట్ ప్రాబ్లం ఉన్నట్లు తొలిసారిగా ఈ పరీక్ష ద్వారా నిర్ధారించడం జరిగింది. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డాక్టర్ నిఖిల్ రేపాక లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్. పరదేశి , డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ మనోజ్, డాక్టర్ శ్రీకాంత్, పి ఆర్ ఓలు నవీన్, కళ్యాణ్, బాబు, సతీష్ ఆసుపత్రి సిబ్బంది ఫాతిమా, బేబీ, కృష్ణవాసు లోకేష్ కళ్యాణ్, వెంకట్ ,భాగ్యలక్ష్మి, కృష్ణ, నర్సింహరావు, స్వీటీ, జబ్బార్,రమేష్, లాబ్ సిబ్బంది స్వప్న, ఉపేందర్, సాయి, శ్రీను, కళ్యాణ్, మెడికల్ సిబ్బంది కిరణ్, సాయి, లక్ష్మి, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్రను జయప్రదం చేయండి

- నేలకొండపల్లిలో పోస్టర్ అవిష్కరణ

(నేలకొండపల్లి-విజయంన్యూస్): ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ చేపట్టినటువంటి భారత్ జోడో పాదయాత్ర జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు కోరారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు నాగరాజు ఈనెల 31న సోమవారం రోజున హైదరాబాద్ నగరంలో గల శంషాబాద్ నందు జరుగుతున్నటువంటి పాదయాత్రకు నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందినటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు



అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను, బహిరంగ సభను జయప్రదం చేయగలరని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న,పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ,పాలేరు నియోజకవర్గం ఎస్ సి సెల్ మాజీ కన్వీనర్ సూరేపల్లి రవి,మారుతి కోటి,పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్,ఉన్నం వెంకటేశ్వర్లు,పర్వత కనకయ్య, గట్టిగొండ్ల వెంకటేశ్వర్లు,సుంకర భూచక్రవర్తి,వడ్లమూడి శ్రీను,దండా రాంబాబు,పల్లపు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# పీఎస్ఆర్ ట్రస్ట్ కబడ్డీ పోటీలను వీక్షించిన వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్

వైరా అక్టోబర్ 29 ( విజయం న్యూస్): ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా పురస్కరించుకొని, ఖమ్మం పట్టణంలో సర్దార్ వల్లభాయ్ స్టేడియంలో జరుగుతున్నటువంటి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ శనివారం సాయంత్రం సందర్శించారు క్రీడా ప్రాంగ



ణంలో రెండు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆటను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు కొనిజర్ల ఎంపీపీ గోసు మధు, పెద్దమనగల సర్పంచి పరికిపల్లి శ్రీనివాసరావు, నాయకులు దేరంగుల బ్రహ్మం, పాసంగులపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ప్రచారంలో దూసుకెళ్తున్న మంత్రి పువ్వాడ

- ఉదయం 6గంటల నుంచే గ్రామాల్లో ఇంటింట ప్రచారం
- టీఆర్ఎస్‌తోనే బంగారు మునుగోడు సాధ్యమంటున్న మంత్రి పువ్వాడ

ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 29(విజయంన్యూస్): మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా మండలంలోని కొరటికల్ గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం సాయంత్రం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. రెండు వేల రూపాయల పింఛన్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు మద్దుతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని మంత్రి కోరారు.మోటర్లకు మీటర్లు పెట్టె బీజేపీని తరిమికొట్టాలి అని హితువుపలికారు.

గ్రామంలో మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ కలియదిరిగి



ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. జనంతో మమేకమవుతూ కష్టసుఖాల్లో ఇంటి పార్టీగా టీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసాను అందిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు తోడుగా వచ్చి మంత్రి అజయ్ ప్రజలతో మమేకమవుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఓటర్లకు తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి స్వాగతం పలుకుతున్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం కేసీఆర్ పాలనకు జేజేలు కొడుతున్నారు. గులాబీ పార్టీని ఎలాగైనా గెలిపించుకోవాలనే కసి కార్యకర్తలతోపాటు సామాన్య ఓటర్లలోనూ కనిపిస్తున్నది.నేడు ఉదయం 6 గంటల నుంచే టీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కదనరంగంలోకి దిగారు.


**మునుగోడు టీఆర్ఎస్‌లో భారీగా చేరికలు**

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా ఇతర పార్టీలకు చెందిన నాయకులు టీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారు. శనివారం మునుగోడు మండలం దుబ్బకాల్వ గ్రామంలోని బీజేపీ కార్యకర్తలు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సారథ్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పువ్వాడ గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే కాకుండా వాటి పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలని శ్రేణులకు మంత్రి పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఎప్పుడో ఖరారు అయిందని, మెజార్టీ కోసమే ప్రచారం చేస్తున్నామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెల్లడించారు.



**మునుగోడులో టీఆర్ఎస్‌కు కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ మద్దతు**

లారీ డ్రైవర్లు, యజమానుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తున్నదని, ఇంకా ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హామీ ఇచ్చారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో తెరాస పార్టీకి కోదాడ లారీ ఓనర్స్



అసోసియేషన్ వారు మంత్రి అజయ్‌ను కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు రూపొందించిన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం మంత్రి మాట్లాడారు సంస్కరణల పేరుతో కేంద్రం రవాణా రంగాన్ని కుదేలు చేసిందని, తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ పర్మిట్‌తోపాటు యాక్సిడెంట్ కేసుల సందర్భంలో డ్రైవర్ల లైసెన్స్‌లను రద్దు చేయడం వంటి అనేక సమస్యలను సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపినట్టు తెలిపారు. రాష్ట్రంలో లేనివిధంగా గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న దన్నారు.

# నవంబరు 12 న జాతీయ లోక్ అదాలత్

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు**

(ఖమ్మం-విజయంన్యూస్): నవంబరు 12న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం సాయంత్రం న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జితో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో న్యాయమూర్తి మట్లాడుతూ నవంబరు 1 నుంచి ముందస్తు పరిష్కార ప్రక్రియ మొదలవుతుందన్నారు. ఈసారి జాతీయ లోక్ అదాలత్ లో వినియోగదారుల ఫోరం మరియు లేబర్ కోర్టు కేసులను కూడా పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. మోటారు వాహన కేసులు కుటుంబ తగాదాలు, చెక్కు కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. జిల్లాలోని మెజిస్ట్రేట్ కోర్టులలో 17 వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటిలో కనీసం పదిశాతం పరిష్కరించేలా మెజిస్ట్రేలకు ఆదేశాలు జారీచేశామన్నారు. చలాన కేసులు మరియు మధ్యం సేవించి వాహనాలు నడిపిన కేసులను కూడా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ముందస్తు లోక్ అదాలలు మోటారు వాహనాలకు సంబంధించి భీమా కేసులను ముందస్తు లోక్ అదాలత్‌లో పరిష్కరిస్తామని న్యాయమూర్తి తెలిపారు. నవంబర్ 2న న్యూ ఇండియా అస్సురెన్స్ కంపెని, నవంబరు 3న



నేషనల్ ఇన్సూరెన్స్ కంపెని, నవంబర్ 9న యునైటెడ్ ఇండియా ఇన్సురెన్స్ కంపెనీల లోక్ అదాలత్ లు జరుగుతాయన్నారు. పాన్ ఇండియా క్యాంపెయిన్ నవంబర్ 9 న న్యాయసేవా సంస్థల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 31 నుంచి నవంబర్ 13 వరకు వివిధ న్యాయ సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. న్యాయ విజ్ఞాన ప్రచారం ద్వారా పౌరులను బలోపేతం చేసే ఉద్దేశ్యంతో గ్రామ గ్రామాన "న్యాయ సహాయం- న్యాయసేవా సంస్థలు" అనే విషయాలపై ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటి ప్రారంభ కార్యక్రమం 31న సాయంత్రం న్యాయసేవా సదన్లో నిర్వహిస్తామన్నారు. జైళ్ళలో మగ్గుతున్న ఖైదీల సంక్షేమం కోసం "హక్ హమారా భౌతో హై" కార్యక్రమంఒ నవంబరు 1 నుండి 12 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


# భోజనం బాగా లేదన్న విద్యార్థి : చితకబాదిన పీఈటి

- సస్పెండ్ చేయాలంటూ తల్లిదండ్రుల ఆందోళన
- హెూం వర్క్ చేయకపోవడంపై భయం కోసమే దండించారంటున్న ప్రిన్సిపాల్

అశ్వారావుపేట అక్టోబర్ 29 (విజయం న్యూస్): స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకులంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఎనిమిదవ తరగతి చదివే చరణ్ అనే విద్యార్థి ని చావ గొట్టడంతో విద్యార్థి తల్లిదండ్రులు గురుకుల పాఠశాలలో ఘర్షణకు దిగారు. రెండు రోజుల క్రితం ఈ గురుకులంలో భోజనం బాగోవడం లేదని మెనూ ప్రకారం భోజనం పెట్టే ఏర్పాటు చెయ్యాలని ఓ ఇద్దరు విద్యార్థులు మీడియా ముందు చెప్పారు. ఈ ఇద్దరు







మీడియా ముందు నోరు విప్పడానికి చరణ్ కారణమని తెలుసుకున్న కాంట్రాక్టు వ్యాయామ ఉపాధ్యాయుడు చరణ్ ని పిలిపించి కిందపడేసి కొట్టాడని, గోడకేసి నెట్టివేసాడని చరణ్ తన తండ్రికి ఫోన్ చేసి చెప్పడంతో చరణ్ తండ్రి స్కూల్ కి వచ్చి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో సదరు వ్యాయామ ఉపాధ్యాయుడు విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించడం, స్థానిక పెద్దలు సర్దిచెప్పడం సరిపోతుంది. అధికారుల నిర్లక్ష్యం కూడా తోడవ్వడంతో విద్యార్థులకు కనీసం సరైన భోజనం కూడా కరువయ్యిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి సదరు టీచర్ పై చర్యలు తీసుకుని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

తమ బిడ్డల బంగారు భవిష్యత్తు బాగుండాలని ప్రభుత్వం కల్పించే విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుందామని గురుకుల పాఠశాలకు పంపిస్తే, మెనూ సక్రమంగా అమలు చేయకుండా విద్యార్థులకు మంచి భోజనం పెట్టకుండా, ప్రశ్నించిన విద్యార్థులపై దురుసుగా ప్రవ ర్తించడం దాడి చేయడం సబబు కాదని, ఎంతో దూరం నుండి తమ బిడ్డలను ఈ గురుకుల పాఠశాలకు పంపిస్తున్నామని, ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులను టార్గెట్ చేసి హింసించడం సరైన చర్య కాదని, ప్రభుత్వం ఇచ్చే సొమ్ముతోటే భోజనాలు పెడుతున్నారు కదా ఇందులో కక్కుర్తి పడి విద్యార్థుల నోటికాడి కూడును లాగేసుకోవడం ఏం న్యాయం అంటూ తల్లిదండ్రులు ప్రశ్నించారు. అసలే చాలీచాలని వస్తువుల మధ్య సరైన భవన సముదాయాలు లేక, సరైన సౌకర్యాలు లేక, విద్యార్థులు సతమతమవుతుంటే వాటికి తోడు మెనూ సక్రమంగా పాటించకపోవడం, విద్యార్థులను బాధ్యతగా చూడకపోవడం లాంటి సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయని, సదరు కాంట్రాక్టు పిఈటి జ్వరం వస్తుందని వేడుకున్నా తల్లిదండ్రులకు ఫోన్ చేసేందుకు ఫోన్ సౌకర్యం కల్పించలేదని, వారి బంధువులు పాఠశాలకు వస్తే తప్ప విషయం తల్లిదండ్రుల దృష్టికి రాలేదని, జ్వరం వస్తున్న కనీసం తల్లిదండ్రులకు సమాచారం కూడా ఇవ్వలేదని, ఇలాంటి కక్ష సాధింపు ధోరణితో సిబ్బంది వ్యవహరిస్తే విద్యార్థుల చదువులు ఎలా ముందుకు వెళ్తాయని, ఉన్నతాధికారులు దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకొని ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై బీసీ గురుకుల పాఠశాలను ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తి, టిఆర్ఎస్ నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి తదితరులు సందర్శించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.



# వానాకాల సీజన్‌లో సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

- మిల్లర్లకు సూచించిన జిల్లా అదనపు కలెక్టర్

ఖమ్మం, అక్టోబర్ 29: 2021-22 వానాకాలం సీజన్ కు సంబంధించి భారత ఆహార సంస్థ కు సిఎంఆర్ లక్ష్యం మేరకు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులు, మిల్లర్లతో సిఎంఆర్ అందజేయడంపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఆహార సంస్థకు సిఎంఆర్ నిర్ణీత కాలవ్యవధిలోగా అందించాలన్నారు. జిల్లాలో 1,86,627 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ కు గాను ఇప్పటివరకు 1,59,344 మెట్రిక్ టన్నులు (85%) అందించినట్లు, మిగులు 27,273 మెట్రిక్ టన్నులు మిల్లర్లు త్వరితగతిన అందజేయాలని ఆయన తెలిపారు. మిల్లర్ల వారిగా కేటాయించిన లక్ష్యం మేరకు వెంటనే చర్యలు చేపట్టి సిఎంఆర్ అందజేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సోములు, అధికారులు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 1న గుండాలలో జరిగే అమరవీరుల సభను జయప్రదం చేయండి

**- నిమ్మల రాంబాబు**

భద్రాద్రి కొత్తగూడెం: సిపిఐ (ఎం-ఎల్) ప్రజాపంథా పార్టీ. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా...దనవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సభలు జరపాలని... నవంబర్ 1న గుండాల మండల కేంద్రంలో జరిగే అమరవీరుల వారోత్సవ సభను జయప్రదం చేయాలని బూర్గంపాడు మండలం భత్తుల నగర్ గ్రామంలో ప్రసార సభ నిర్వహించడం జరిగింది.



ఈ సభలో లిప్రగతిశీల మహిళా సంఘం. పాల్వంచ డివిజన్ నాయకురాలు. పద్మ (సర్పంచ్ బంద్రుగొండ) గ్రామ నాయకులు. కొర్సా కన్నయ్య, ఇర్పా సతీష్, సుబ్బరాజు, రాంబాబు, వెంకటేశ్వర్లు ,రమేష్, నాగలక్ష్మి ,అనసూయ, కే.జ్యోతి, జయలక్ష్మి,బి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ బాబు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం, పరామర్శలు

బూర్గంపహాడ్, అక్టోబర్ 27(విజయం న్యూస్): పినపాక మండల పరిధిలోని తోగ్గుండెం, గోవిందాపురం గ్రామాలలో పర్యటించిన నవీన్ బాబు కు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, అనారోగ్యం తో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయంఅందించారు. యువతకు స్పోర్ట్స్ కిట్లు, కానిస్టేబుల్ మరియు



యస్ ఐ, ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు షూస్, వారికి కావలసిన వసతులను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా నవీన్ బాబు మాట్లాడుతూ ఎవరు కష్టాల్లో ఉన్న ఆదుకునేందుకు ఆలోచించకుండా ముందుంటామని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నవీన్ బాబు ఆర్మీ చేసే సేవలు ఎన్నటికీ మరువలేనివని ప్రజలు కొని అడుగుతున్నారు. అనంతరం ఇటీవలే మరణించినా పినపాక విలేకర్ కొప్పుల సంపత్ కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్ని విషయాలల్లో అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు


- కుటుంబానికి అర్థిక సహాయం

అశ్వారావుపేట అక్టోబర్ 29 (విజయం న్యూస్): అశ్వారావుపేట మండలం లోని పేటమాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగళ్ళపు చెన్నకేశవరావు ఆధ్వర్యంలో గతవారం గుండెపోటుతో మరణించిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించినారు వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు మృతునికి భార్యకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేసారు. అశ్వారావు పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు వారి కుటుంబ సభ్యులను



పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పటం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. పరామర్శించిన వారిలొ టిపిసిసి సభ్యులు వగ్గెల పూజ ఎంపీటీసీ వేముల భారతి సత్యవరపు బాలగంగాధర్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాఅధ్యక్షుడు బూసి పాండురంగ , బండారు మహేష్ ఎంపీటీసీ వగ్గెల అనసూయ , ఎంపీటీసీ వేముల భారతి సత్యవరపు తిరుమల బాలయ్య ఎంపీటీసీ రమాదేవి. చిన్నం శెట్టి రామకృష్ణ .కృష్ణ ,వజ్రమ్మ పేటమలపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఖరీదైన మద్యం.. కల్తీమయం..!




- పినపాక నియోజకవర్గంలో జోరుగా మద్యం దందా....
- మద్యం దుకాణాల్లోనే కల్తీ మద్యం అమ్మకాలు...?
- అనారోగ్యం పాలవుతున్న మద్యం ప్రియులు...
- పర్యవేక్షణ లోపంతో రెచ్చిపోతున్న కల్తీ గాళ్లు...



**మణుగూరు, అక్టోబర్ 29 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని మణుగూరు బూర్గంపాడు అశ్వాపురం పినపాక బయ్యారం కరకగూడెం మండలాల్లో మద్యం దుకాణాల్లో కల్తీ అమ్మకాలు రోజురోజుకు శృతిమించి పోతున్నాయి. దీంతో పినపాక నియోజకవర్గం అక్రమ వ్యాపారాలకు ఇటీవల కేంద్ర బిందువుగా మారింది. కల్తీ మద్యం వ్యాపారాలు సజావుగా సాగేందుకు సంబంధిత అధికారులకు భారీగా ముడుపులు ముట్ట చెబుతున్నట్టు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.

**అధికారుల అండదండలతోనే... అక్రమ మద్యం దందా..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని బూర్గంపాడు మండలం ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో మద్యం వ్యాపారులకు వరంగా మారింది. నిత్యం పగలు రేయి అనే తేడా లేకుండా మధ్యాన్ని అధిక ధరలకు ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్నారు. కళ్ళముందే పట్టపగలు ఆటోలలో మద్యాన్ని తరలిస్తున్న సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంకా అధికంగా డబ్బు సంపాదించాలని దుర్బుద్ధితో కొందరు మద్యం వ్యాపారులు కల్తీ మద్యం తయారీకి తెర లేపారు.

**మద్యం దుకాణాలపై పర్యవేక్షణ లోపం...**

మద్యం దుకాణాలపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. తనిఖీలు చేయకపోవడంతో మద్యం వ్యాపారులు కల్తీ మద్యం అమ్మకాలకు తెగబడుతున్నారు. వీకెండ్ కు ఒక్కసారి మద్యం తాగుదామనుకునేవారు వేలాది రూపాయలు వెచ్చించి మద్యం కొనుగోలు చేసిన చివరికి కల్తీ మద్యం తాగాల్సి వస్తుందని దీంతో అనారోగ్యాలకు గురవుతున్నారని ఎందరో మద్యం ప్రియులు వాపోతున్నారు.

**అక్రమ మద్యానికి అడ్డా...**

పినపాక నియోజకవర్గం అక్రమ మద్యానికి అడ్డాగా మారింది. నియోజక వర్గంలోని మద్యం దుకాణాల యజమానులు "ఆడిందే ఆట...పాడిందే పాట" కొన్ని బ్రాండ్లు మాత్రమే దుకాణాల్లో అమ్ముతూ...బెల్టు షాపులకు మాత్రం అన్ని బ్రాండ్ల మద్యం సరఫరా చేస్తున్నారు. మా దగ్గర ఇవే ఉంటాయి .కొంటే కొను లేకుంటే లేదు అన్న చందంగా మారింది.. మద్యం దుకాణాల తీరు.కొంతమంది దుకాణా దారులు మరో అడుగు ముందేస్తూ... కొన్ని బ్రాండ్లకు ఎం ఆర్ పి లకు మంగళం పాడుతున్నారు.ఇదంతా ఎవరికీ తెలియదా అంటే...తెలుసు కానీ...మాదృష్టికి రాలేదు వస్తే చర్యలు తీసుకుంటాం. అధికారులు చెప్పే సమాధానం.



## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

**వైరా అక్టోబర్ 29 (విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని వైరా మండలాల్లో నాగుల చవితి పర్వదినం సందర్భంగా ప్రముఖ దేవాల యాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నాగేంద్ర స్వామి దేవాలయాల్లోని భక్తులు పుట్టలో పాలు పోసి నాగేంద్రునికి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు నాగుల చవితి సందర్భంగా నాగేంద్రునికి పూజలు చేయడం వలన మంచి శుభ ఫలితాలు అందుతాయని భక్తులు తెలిపారు నాగుల చవితి పర్వదినం సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో
## బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన శిబిరం

**బూర్గంపహాడ్, అక్టోబర్ 29(విజయం న్యూస్):** సారపాక ఐటీసీ ఎంప్లాయిస్ కాలనీ కళ్యాణి కమ్యూనిటీ హాల్లో మహిళలకు రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. సునీత రేడియేషన్ ఒంకాలోజిస్ట్ హైదరాబాద్ మాట్లాడుతూ మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు,బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 150 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు



టీ.యస్ భాస్కర్ రావు,రోటరీ క్లబ్ కార్యదర్శి టీ.విజయ్ కుమార్,మెడికల్ ఆఫీసర్ ఐటీసీ,డా.టీ. నిఖిల్,ఐటీసీ మెడికల్ ఆఫీసర్, డా. అమృతా సింధు ఐటీసీ మెడికల్ ఆఫీసర్, బి.యం.యస్ అధ్యక్షులు సునీత మోహంతి, కథర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి

**ఏన్కూరు, అక్టోబర్ 29(విజయం న్యూస్):** పత్తికి క్వింటాకు 12 వేల రూపాయలు మద్దతు ధరనిర్ణయించి సిసిఐ కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని రాయమాదారం గ్రామంలో జరిగిన పత్తి రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి పంట దిగుబడి రైతులు నష్టపోయారని,



పత్తి పంట సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. మద్దతు ధర పెంపుదల కోసం రైతులు ఉద్యమంలో కలిసి వచ్చి విజయవంతం చేయాలన్నారు. అనంతరం రైతు సంఘం బృందం రైతుల ఇళ్లలోని పత్తిని పరిశీలించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, మహిళా రైతు నాయకురాలు మన్నేపల్లి పద్మ, ఇమ్మడి పుల్లయ్య, రమేష్, భూలక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో కాంగ్రెస్ అభ్యర్థి కోసం ప్రచారం చేసిన కూసుమంచి నేతలు

**కూసుమంచి, అక్టోబర్ 29(విజయంన్యూస్):** మునుగోడు ఉప ఎన్నికలో.భాగంగా పీసీసీ అధ్యక్షుడి పిలుపుమేరకు, పీసీసీ ఉపాధ్యక్షులు, మాజీమంత్రి సంభాని



చంద్రశేఖర్ ఆదేశానుసారం మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతితో కలిసి కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మద్ హాఫీజుద్దీన్, ఈశ్వరమాధారం సర్పంచ్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా బీసీ నాయకులు, దాసరి వెంకన్న, బెల్లంకొండ సాయికిరణ్, చెన్ను వెంకటరమణ,అంజిరెడ్డి, తదితరులు విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు.



## మునుగోడులో టీఆర్ఎస్ గెలుపు ఖాయం

**ఎమ్మెల్యే రాములు నాయక్, ఎమ్మెల్సీ తాత మధు**

**కొంపల్లిలో కాంగ్రెస్ నుండి పలు కుటుంబాలు టీఆర్ఎస్ పార్టీలో చేరిక**

**కారేపల్లి అక్టోబర్29 (విజయం న్యూస్):** మునుగోడు ఉపఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి భారీగా మద్దతు



పెరుగుతోంది. మునుగోడు మండలం కొంపల్లి ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నుండి పలు కుటుంబాలు టీఆర్ఎస్ పార్టీలో చేరాయి. చేరిన కుటుంబాలను వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, ఎమ్మెల్సీ తాత మధుసుధన్ టీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తమ పార్టీలో చేరిన వారిని అభినందించారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో యంపల్ల సత్తయ్య, యంపల్ల సైదుల, చింతల దుర్గయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముత్యాల అప్పారావు, పసుపులేటి మోహన్ రావు, లకావత్ గిరిబాబు, ఇల్లందు మార్కెట్ చైర్మన్ బాణోత్ హరిసింగ్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, ఎంపిటిసి ఉమాశంకర్, సర్పంచ్ బాణోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ లు దేగల ఉపేందర్, పొగుల శ్రీను, ఉద్యమకారుడు వేల్పుల నర్సింహారావులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత**

**బూర్గంపహాడ్, అక్టోబర్ 29(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో 5వ రోజు అనునిత్యం ప్రజల కొరకు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు శనివారం నాడు సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ఒడియా క్యాంపు,సాయిబాబా గుడి ఏరియాలలో బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత విస్తృతంగా పర్యటించడం జరిగింది. ఉదయం 6 గంటల నుంచి కాలనీలో పలువురు వృద్ధులు,మహిళలు, యువకులను, ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు కాలినడక నడుస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు రకాల సమస్యలు వారి దృష్టికి స్థానిక ప్రజలు తీసుకువెళ్లారు రేగా కాంతారావు దృష్టికి తీసుకువెళ్లి అన్ని సమస్యలను త్వరగా రీతిన పరిష్కరిస్తామని స్థానిక ప్రజలకు భరోసా వారు కల్పించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ అనునిత్యం ప్రజలకు కోసం కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు,సమస్యలు పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు పర్యటనలో భాగంగా పలువురు వృద్ధులు మహిళలు, యువకులను ఆప్యాయంగా, పలకరిస్తూ ముందుకు సాగారు, కాలినడకన నడుస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రజలకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్ని వర్గాల సంక్షేమ కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారు అన్నారు సంక్షేమలోను సంక్షేమానికి పెద్దపీట రాష్ట్రంలోని దేశంలోనే అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్తున్నారు అన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు ,రైతు బీమా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, 24 గంటల ఉచిత విద్యుత్, వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు, అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని కరోనా సంక్షోభంలో కూడా సీఎం



కేసీఆర్ గారు సంక్షేమానికి పెద్ద పీటవేశారని గుర్తు చేశారు, తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సంకల్పంతో మిషన్ భగీరథ పథకాన్ని ఏర్పాటు చేసి విజయవంతంగా అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతున్నది అన్నారు.

ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు అందించాలని సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి ఇంటింటికి రక్షిత మంచినీరు అందిస్తున్నారు అన్నారు, అదేవిధంగా పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముందుకు వెళ్తున్నారన్నారు. అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ నుంచి కోట్లాది రూపాయల నిధులను ప్రత్యేకంగా కేటాయించి అభివృద్ధి చేస్తున్నారన్నారు, నిత్యం ప్రజలలో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి వారు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు, రానున్న రోజులలో మరింత అభివృద్ధి దిశగా పినపాక నియోజకవర్గం ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మీ చైతన్య రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య చిరంజీవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెజ్జంకి కనకాచారి, మాజీ ఎంపీటీసీ బిక్షపతి, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి గుల్ మహమ్మద్, నక్క రమాదేవి, కర్రీ నాగ, అరుణ్ ప్రసాద్, పంగి సురేష్, నాగ్, సురేష్,సుది పాక ఈశ్వరరావు, దార నర సింహారావు, రెడ్డి పోగు రవి, ధారా వెంకట రాములు, యువజన నాయకులు దాసరి మోహన్, భూక్య కృష్ణ, ముడ్ మని, ములకలపల్లి ప్రసాద్, రాయల నాగేంద్ర,జీనుగు దాసు, గోడ్ల రాజు, నాగ్ రవి, ఫోటో గ్రాఫర్ సురేష్,సోను, చేలకాని శివ రామ కృష్ణ, చింత పృద్వి, ప్రేమ్,రాజేష్ నాగ్, సందీప్, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, రంజిత్, ఏసు చింటూ, డానియల్, మహేష్, నారాయణ, అజయ్, వేణు, రాజేష్,జానీ, మహేష్, బలరాం, ఆకాష్, మహేష్ ,రమేష్, సందీప్ ,పలువురు అధికారులు తదితరులు, స్థానిక ప్రజలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి

**ఏన్కూరు, అక్టోబర్ 29(విజయం న్యూస్):** మండల వ్యాప్తంగా శనివారం నాగుల చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

టిఎల్ పేట, ఏన్కూరు, గార్లఒడ్డు తదితర గ్రామాల్లో చిన్నారులు, మహిళలు పుట్టల దగ్గర పసుపు కుంకుమలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు. దీపావళి అమావాస్య అనంతరం 4వ రోజున వచ్చే పండుగ నాగుల చవితి.

ఇది కార్తిక శుద్ధ చతుర్థిన వస్తుంది. ఈ రోజున నాగ దేవతలకు పూజలు చేస్తారు. పంచామృతములతో అభిషేకాలు చేశారు. నాగదేవతలకు పూజలు చేస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం.



విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం అక్షర సమరానికి నాంది..
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.